క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

కలికిరి : మండలంలోని మేడికుర్తి గ్రామంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శుక్రవారం గడప గడపకు ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటారని మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి ఎద్దులవారిపల్లి, మేడికుర్తి, సాయంత్రం 4 గంటల నుంచి ఆసాదివారిపల్లి, రేగుంటవారిపల్లి, ఓబులేషుపురం, కుమ్మరపల్లి, సన్యాసివారిపల్లిలో ఎన్నికల ప్రచారం జరుగుతుందని పేర్కొన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వడదెబ్బపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుధాకర్

వాల్మీకిపురం : వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చింతపర్తి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుధాకర్ అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని చింతపర్తి ఎంపీపీ పాఠశాలలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలో వేడిని నియంత్రించే వ్యవస్థ విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భానుబి, ఎఎన్‌ఎం హృదయేశ్వరి, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం


నాటుసారాను స్వాధీనం చేసుకొన్న సీఐ పులిశేఖర్

వాల్మీకిపురం : 50 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొన్న సంఘటన మండలంలోని చింతపర్తిలో చోటు చేసుకొంది. గురువారం మండలంలోని చింతపర్తి పంచాయతీలో సీఐ పులిశేఖర్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాలు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్మాణంలో ఆగిపోయిన ఓ ఇంట్లో 50 లీటర్ల నాటుసారాను గుర్తించినట్లు సీఐ పులిశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగేశ్వర రావు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ జాతర


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి బాహుదానది ఒడ్డున వెలసిన గుంటి గంగమ్మ జాతర గురువారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి తెల్లవారుజామున అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారికి భక్తులు దీలు, బోణాలు సమర్పించారు. రాత్రి చాందినీబండ్లు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

మదనపల్లె సిటీ : ఆర్యవైశ్యులను కించపరిచే విధంగా మాట్లాడిన మాజీ సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గార్ల చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రావులపాలెం సభలో చంద్రబాబు కిరాణాషాపుల్లో గంజాయి అమ్ముతున్నారని ఆర్యవైశ్యులను కించపరిచే విధంగా మాట్లాడటం శోచనీయమన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

నవోదయకు ఎంపిక


లహరి

పెద్దతిప్పసముద్రం : స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన లహరి నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి ఎంపికైనట్లు హెచ్‌ఎం అపర్ణాదేవి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న ఈ.లహరి 9వ తరగతి నుంచి ప్రవేశం కోసం ఇటీవల జరిగిన నవోదయ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించిందన్నారు. సదరు బాలికను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు అతిథి భోజనం

పుల్లంపేట : మండల పరిధిలోని దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎస్.వి.రమణ 12వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు అతిథి భోజనం వడ్డించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు ఏకమైనా విజయం వైఎస్సార్‌సీపీదే

- స్థానికులను ఆదరించండి
- పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కలకడ : బాటవారిపల్లెలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీతోపాటు కాంగ్రెస్ పార్టీ జతకలిసి ఏకమైనా విజయం మాత్రం వైఎస్సార్‌సీపీదే అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం కలకడ మండలం కె.బాటవారిపల్లె పంచాయతీలో ఆయన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలోనే ఎన్నికలలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు హామీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో నవ్వులపాలు అయిందని గుర్తు చేశారు. 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, 3 సార్లు ఓటమి పాలైనా ప్రజలలోనే నివాసం వాల్మీకిపురంలోనే కేవలం 30 నిమిషాల ప్రయాణ దూరంలో నిత్యం అందుబాటులో ఉన్నానని గుర్తు చేశారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వలే తెలంగాణలో ఉండనని, అందిరికీ అందుబాటులో స్థానికుడిగానే ఉంటానని అన్నారు. రైతులకు, మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే వరాల జల్లు కురిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. టీడీపీ ఆరు సూత్రాల అమలు ఎవరూ నమ్మరని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కరూ నమ్ముతారని అన్నారు. ఎంపీగా పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డి హ్యాట్రిక్ విజయంలో అందరి సహకారం అవసరమని ఎంపీపీ శ్రీదేవి, కలికిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్‌రెడ్డిలు కోరారు. కలకడ మండలంలో 2009, 2019 ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ మెజారిటీ సాధించిన విషయం గుర్తు చేశారు. పింఛన్ పంపిణీ నుంచి వలంటీర్‌ల సేవలను నిలువరించింది టీడీపీ అని, ఆ పార్టీకి వృద్ధులు, వికలాగులు, పింఛన్‌దారుల శాపనార్థాలు తప్పవన్నారు. మంచిని చంద్రబాబు ఎప్పుడూ చేయనివ్వరని, చేసే వారికి అడ్డుపడటమే బాబు అండ్‌కో వారి పని అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటు బ్యాంక్ వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉందని, కార్యకర్తలు కలసికట్టుగా పలు మార్లు ఓటర్లను కలిసి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవికుమార్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ రామచంద్ర, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ కరీముల్లా, వైఎస్సార్ సీపీ నాయకులు రవికుమార్, షావత్‌అల్లీఖాన్, ప్రదీప్‌రెడ్డి, కేఎస్ మస్తాన్, జిలానీ, అంజన్‌కుమార్, జయప్రకాష్, సుధాకర, సుల్తానీబాషా, బాబురెడ్డి, చిన్నరెడ్డెప్ప, నీళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి

కలికిరి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మళ్లీ వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లూరులో గురువారం గ్రామ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును వివరించడంతోపాటు సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ గెలుపు ఆవశ్యకతను వివరించాలన్నారు. ఎన్నికలలోపు నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి గెలునకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీనాథరెడ్డి, వైస్ సర్పంచ్ సురేష్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రత్నశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, నాయకులు రౌనఖ్‌బాషా, సాజితుల్లా, వెంకటరమణ, శ్రీనివాసులురెడ్డి, మునిరెడ్డి, జాహిద్, చాను, హసన్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలి

గుర్రంకొండ : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డిలను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంగసముద్రం పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓట్లు వేసి మూడోసారి ముచ్చగా వారిని గెలిపించాలన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపే నాయకులను ఎన్నుకోవాలన్నారు. తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. టీడీడీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మితే ప్రజలు మోసపోయినట్లేనన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచిపోయారన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉండడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాగేంద్ర, సర్పంచ్ మంగళాంబ, నాయకులు రెడ్డిమోహన్, అల్మాస్, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

సీమ అభివృద్ధి కోసం కృషి చేయండి

కలకడ : రాజ్యసభలో, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, సాగునీరు, తాగునీరు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయడానికి కృషి చేయాలని టీటీడీ నార్త్‌ఇండియా ఎల్‌ఏసీ ఉపాధ్యక్షులు బండపల్లి మదన్‌మోహన్‌రెడ్డి, అఖిల భారత పంచాయతీ పరిషత్ కన్వీనర్ చిదంబర్‌రెడ్డి కోరారు. గురువారం ఢిల్లీ పార్లమెంట్ భవన్‌లో వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపికైన రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డిల ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కలకడ మండలం నుంచి మధన్‌మోహన్‌రెడ్డి, గుట్టపల్లె నుంచి చిదంబర్‌రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ కాలువ, ఝరికోన ప్రాజెక్ట్, రాయలసీమలో ఉన్న తాగునీరు, సాగునీరు ప్రాజెక్టులు, రైలు మార్గం అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపి అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కోరారు. అందుకు స్పందించిన రాజ్యసభ నూతన సభ్యులు రాయలసీమ అభివృద్ధి తమ బాధ్యతగా గుర్తు పెట్టుకుంటామని, నిధుల కోసం పోరాడుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా


ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో రాజీనామా చేస్తున్న వలంటీర్లు

వాల్మీకిపురం : గుర్రంకొండ మండలం మర్రిపాడుకు చెందిన వలంటీర్లు మూకుమ్మడిగా తమ వలంటీరు విధులకు రాజీనామా చేశారు. రాజకీయ పరంగా వలంటీర్లపై అనవసర ఆరోపణల నేపథ్యంలో మర్రిపాడు గ్రామ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్లు గురువారం మూకుమ్మడిగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థానికంగా తమకు గ్రామంలోనే సేవ చేయడానికి అవకాశం కల్పించారన్నారు. ప్రతిపక్ష నాయకులు వలంటీర్లపై కుట్రలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు ఖాదర్‌వలిఖాన్, నరేష్, జవహర్ బాషా, మదనమోహన్, రియాజ్, ఖాజా, గంగాధర్, అమ్మాజాన్, ఇఫనా, చంద్రకళ, నాగవేణి, బషీరున్నిసా, హసీనా, షర్మీల, నందిని, ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్


విజయగణపతి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పీలేరు : పీలేరులో శ్రీ విజయ గణపతి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా హరిబాబునాయుడు, అధ్యక్షులుగా బాబురెడ్డి, ఉపాధ్యక్షులుగా తాటిపర్తి రామకృష్ణ, హరిప్రసాద్, రమణారెడ్డి, కార్యదర్శిగా చిన్నికృష్ణ, ఉపకార్యదర్శిగా శ్రీనివాసులు, ఇలీష్, పులనబాషా, కోశాధికారిగా బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా నారాయణరెడ్డి, జయచంద్ర, యల్లయ్య, రమేష్‌నాయుడు, విజయ్‌కుమార్‌నాయుడు, చంద్రారెడ్డి, రవి, ఖాదర్‌బాషా ఎన్నికయ్యారు.

పాఠశాలల్లో వాటర్‌బెల్


వివేకానంద మున్సిపల్ పాఠశాలలో నీళ్లు తాగుతున్న విద్యార్థులు

మదనపల్లె సిటీ : ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌బెల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రంగా ఎండలు మండుతుండటంతో విద్యాశాఖ ముందు జాగ్రత్తలు చేపట్టింది. ఇందులో భాగంగా మదనపల్లె మున్సిపాలిటీ, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్‌బెల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రోజుకు ఉదయం 8.45, 10.05, 11.50 గంటలకు వాటర్‌బెల్ కార్యక్రమం జరుగుతుందని ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు


అంగళ్లులో ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

కురబలకోట : ఓటు హక్కు అవగాహన కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. వివిధ శాఖల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో గురువారం అంగళ్లులో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎఎన్‌ఎంలు, టీచర్లు, ఆశా వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అంగళ్లులో ర్యాలీ, ప్రదర్శనతో పాటు మానవహారం నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజక వర్గ ఈఆర్‌ఓ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి పునాది వేయాలన్నారు. ప్రలోభాలకు గురికాకుండా విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. ఇష్టమొచ్చిన పార్టీకి ఓటు వేసుకోవచ్చన్నారు. కురబలకోట తహసీల్దారు ఈశ్వరమ్మ మాట్లాడుతూ ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు.18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటు ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి మీడియాలో కూడా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. బి.కొత్తకోట తహసీల్దారు పుణ్యవతి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రతి ఓటు విలువైనదేనన్నారు. ఒక్క ఓటు కూడా చరిత్ర గతిని మార్చడంతో పాటు దేశ రాజకీయాలు తారుమారైన సంఘటనలు ఉన్నాయన్నారు. ఎంపీడీఓ హరినారాయణ మాట్లాడుతూ ఓటు రాజకీయాలను శాసిస్తుందన్నారు. ఇది హక్కే కాదు బాధ్యతయని కూడా మరువరాదన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి


ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

కేవీపల్లె : సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పీలేరు, కేవీపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తీతవగుంటపల్లె పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూర్చారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం, మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ పాలన ఇంటివద్దకే వచ్చినట్లు చెప్పారు. నిరంతరం ప్రజాసేవకు అంకితమైన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, రాజన్న, వెంకటరమణనాయుడు, వీరకుమార్, పొత్తపు సతీష్‌రెడ్డి, రామకృష్ణ, రవీంద్ర, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి


ఓటుహక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

పీలేరు : ఓటు హక్కు చాలా విలువైందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మహబూబ్‌బాషా అన్నారు. గురువారం ఓటుహక్కు వినియోగంపై తహసీల్దార్ కార్యాలయం నుంచి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు ఎన్‌సీసీ, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, పోలీసు సిబ్బందిచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని తెలిపారు. మన భవిష్యత్తును ఉన్నతంగా మలచుకోవడానికి, మంచి పాలకులను ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఉపయోగపడుతుందని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా ప్రశాంత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ మోహన్ రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో రాజమ్మ, ఎంఈవో లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఎం లక్ష్మణ్‌రెడ్డి, ఏఎస్‌వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి


ఇఫ్తార్‌విందులో పాల్గొన్న టి. సాహిత్‌రెడ్డి

కేవీపల్లె : వైఎస్సార్‌సీపీతోనే ముస్లిం మైనారిటీల అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సాహిత్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని నూతనకాల్వ మసీదులో ముస్లిం మైనారిటీలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అన్ని విధాలా అండగా నిలుస్తోంది వైఎస్సార్‌సీపీనేనని తెలిపారు. మసీదుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విరివిగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లింలకు వ్యతిరేకంగా పని చేస్తున్న మతతత్వ పార్టీల కూటమికి ఈ సార్వత్రిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు అస్లాం, ఖాదర్‌బాషా, అల్లాబక్షు, మోజన్, మొహమ్మద్, ఇంతియాజ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి పాటు పడాలి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ కేశవరెడ్డి

వాల్మీకిపురం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడానికి కష్టపడి పని చేయాలని ఉపసర్పంచ్ కేశవ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఇంటింటికి పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. పేద ప్రజల అభివృద్ధి, వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే గెలిపించుకుంటే పథకాలన్నీ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదరి, శ్రీనివాసులు, నాగరాజ, శీన, ముని, తదితరులు పాల్గొన్నారు.

90 శాతం పింఛన్ల పంపిణీ


తంబళ్లపల్లె: పెన్షన్ ఇస్తున్న ఎంపీడీవో కృష్ణమూర్తి


గుర్రంకొండ : పింఛన్ ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి

తంబళ్లపల్లె : మండలంలో గురువారం పెన్షన్ల పంపిణీ 90 శాతం పూర్తి చేసినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. అన్ని గ్రామ సచివాలయాలలోనూ మండలంలో 6327 మంది పెన్షన్‌దారులకు గాను 5694 మందికి పెన్షన్ పంపిణీ చేసినట్లు తెలిపారు. నడవలేని వృద్ధులకు ఇంటివద్దకే వెళ్లి పంపిణీ చేయాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించడం జరిగిందన్నారు. కార్డు దారులకు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఎండీయూలకు సూచించారు. తంబళ్లపల్లెలో జరుగుతున్న నిత్యావసర సరుకుల పంపిణీ పరిశీలించారు.

ఇంటికే వెళ్లి పింఛన్ అందజేత

గుర్రంకొండ : వికలాంగులు, నడవలేని వృద్ధులు, పక్షవాతం, ఇతరత్రా జబ్బులతో మంచంపై ఉన్న రోగులకు సచివాలయ ఉద్యోగులు ఇంటికే వెళ్లి పింఛన్ డబ్బులు పంపిణీ చేశారు. ఇలాంటి వారి సమాచారం అందుకొన్న వెంటనే సచివాలయ ఉద్యోగులు స్పందిస్తుండడం విశేషం. గురువారం గుర్రంకొండ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు మానవత్వంతో తమ బాధ్యతలు నిర్వహించారు.

పండుటాకుల పడిగాపులు

కేవీపల్లె : చంద్రబాబు కుట్రలతో నానా తిప్పలు పడుతున్నామని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల కోసం రెండో రోజులుగా పడిగాపులు కాస్తున్నామని పేర్కొంటున్నారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అవ్వాతాతలకు గ్రామ వలంటీర్లు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసేవారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గ్రామ వలంటీర్‌ల సేవలు నిలిపివేశారు. దీంతో పలు గ్రామాల్లో ఈ నెల పింఛన్ పొందడానికి గ్రామ సచివాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు


కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు

నిమ్మనపల్లి : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు మదనపల్లి డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సద్గురుడు, ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి, కేంద్ర సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి వెంగంవారిపల్లె పంచాయతీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పంచాయతీలోని గొల్లపల్లె, బాలినాయనపల్లె, ఎస్సీ కాలనీ ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాలలో కేంద్ర బలగాలతో కవాతు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కవాతులో భాగంగా ప్రజలకు ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయడం బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంను కలిసిన బలిజ నేతలు


సీఎంను కలిసిన బలిజసేవాసమితి అధ్యక్షులు

మదనపల్లె : బలిజల చిరకాల కోరికలన్నింటినీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో నెరవేర్చినందుకు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి మదనపల్లె బలిజ సేవా సమితి అధ్యక్షులు బీపీఎల్.విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మేమంతా సిద్ధం బస్సుయాత్రలో భాగంగా బుధవారం పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం అమ్మగారిపల్లె బస వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో.. బీపీఎల్.విజయకుమార్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో మదనపల్లెలో రెండుచోట్ల శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలు, బలిజ కమ్యూనిటీ భవనానికి కోట్ల విలువ చేసే ప్రభుత్వస్థలం సమకూరిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బలిజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు పనిచేయాలని సీఎం వైఎస్.జగన్.. బలిజసేవాసమితి అధ్యక్షులు బీపీఎల్.విజయకుమార్‌కు దిశానిర్దేశం చేశారు. విజయ్‌కుమార్‌తో పాటుగా సీఎంను కలిసిన వారిలో టీటీడీ బోర్డు మాజీ మెంబర్ పోకలఅశోక్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకాచలపతి తదితరులు ఉన్నారు.

బలిజల ఆకాంక్షలు నెరవేర్చింది వైఎస్సార్‌సీపీనే

ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్


వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌ను సత్కరిస్తున్న బలిజ సేవాసమితి కమిటీ సభ్యులు

మదనపల్లె : పట్టణంలోని బలిజల ఆకాంక్షలను గౌరవించి, వారి చిరకాల కోర్కెలను సాకారం చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. గురువారం పట్టణంలోని బలిజసేవాసమితి కార్యాలయానికి వెళ్లిన ఆయన తొలుత శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బలిజ సేవాసమితి సభ్యులతో సమావేశమయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో బలిజలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలోని మల్లికార్జున సర్కిల్, బసినికొండ వై జంక్షన్‌లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతోపాటుగా, ఏర్పాటుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారం అందించారన్నారు. రెండు సర్కిల్స్‌ను శ్రీకృష్ణదేవరాయల సర్కిల్‌గా పిలిచేందుకు అనుమతులు ఇప్పించారన్నారు. అలాగే.. బలిజల కమ్యూనిటీ భవనానికి బసినికొండ రెవెన్యూ గ్రామం పరిధిలో నేషనల్ హైవేకు ఆనుకుని కోట్ల రూపాయల విలువ చేసే 1.83 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఇవన్నీ బలిజ కులస్తుల కోరిక మేరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగినవేనన్నారు. బలిజ కులస్తులు మేలు చేసిన వారిని మరువరని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా బలిజ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు బీపీఎల్.విజయ్‌కుమార్, కార్యదర్శి విజయలక్ష్మీభాస్కర్, ట్రెజరర్ మదనేశ్వర్, భానుప్రకాష్, పగడాలసూరి, శ్రీనివాసులు, రాజ్‌భవన్‌రాజా, పూలనాగరాజు తదితరులు ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌ను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి, వైఎస్సార్ సీపీ నాయకులు కత్తిమంజు తదితరులు పాల్గొన్నారు.